క్లుప్తంగా

వేణుగోపాల స్వామి నాగవెల్లి



మడికొండ: కాజీపేట మండలం మడికొండ 64వ డివిజన్ లోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి ఉదయం పూర్ణాహుతి నిర్వహించి, రాత్రి గజవాహనంపై గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించారు. బండ్ల తీర్థం, నాగవెల్లి, ఏకాంతసేవ చేశారు. ఆలయ అధ్యక్షుడు కల్లెపు నరేష్, కమిటీ సభ్యులు కడార్ల నరేందర్, నార్ల గిరి సతీష్, పత్తిపాక ఉపేంద్రచారి, రవీందర్, బోగి దయాకర్, డాక్టర్ తుమ్మ యాదగిరి, కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, దువ్వ నవీన్, దువ్వ శ్రీకాంత్, కంచనపల్లి వెంకటయ్య, పెండ్లి కృష్ణమూర్తి, బైరి లింగమూర్తి, ఓర్సు రాజు, అర్చకులు వెలగలేటి కృష్ణమాచార్యులు, ముస్కే శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

గోవిందరాజుల వసంతోత్సవం



వరంగల్ చౌరస్తా: నగర నడిబొడ్డున గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతుడైన గోవిందరాజ స్వామి వసంత ఉత్సవ ఊరేగింపు.. మేళతాళాల మధ్య శుక్రవారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు వరయోగుల శ్రీనివాసాస్వామి, కార్య నిర్వహణాధికారి మిట్టపల్లి భాస్కర్, శ్రీనివాస స్వామి, తిరునగరి నరసింహస్వామి, లక్ష్మణస్వామి, సంతోష్ స్వామి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల జాతరకు తరలిన ప్రజలు

ఖిలా వరంగల్: హోలీ పర్వదినం సందర్భంగా మధ్యకోటలోని ప్రజలు శుక్రవారం సాయంత్రం కొమ్మాల జాతరకు తరలివెళ్లారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లు, పలు రకాల వాహనాల్లో జాతరకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కలు సమర్పించారు.

విద్యార్థులకు నగదు పురస్కారం



కాజీపేట రూరల్: ఫాతిమామాత ఉత్సవాల్లో భాగంగా భక్తులు, విశ్వాసులు ఫాతిమా చర్చికి శుక్రవారం తరలివచ్చి ప్రార్థనలు చేశారని ఫాదర్ జి.అనుకిరణ్ తెలిపారు. ఉత్సవాల ముగింపులో భాగంగా విద్యార్థులకు బైబిల్‌పై క్విజ్ నిర్వహించారు. విజేతలకు నగదు, ప్రశంశ పత్రాలు అందజేశారు. పునీత సెసిలియా వరంగల్ పీఠగాయక బృందం ఫాదర్ నమిండ్ల సురేందర్ నేతృత్వంలో సంగీత దర్శకుడు నల్ల ప్రణీల్ ఆధ్వర్యంలో 100 మంది గాయకులు ప్రత్యేక గీతాలు ఆలపించారు.

మత సామరస్యానికి నిదర్శనం



ఖిలా వరంగల్: శాంతి, మత సామరస్యానికి పవిత్ర రంజాన్ మాసంలోని ఉపవాస దీక్ష ప్రతీక అని ఈద్గా మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఖిలా వరంగల్ ఈద్గా మసీదులో తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, హిందువుల ఐక్యతకు రంజాన్ నిదర్శనం అని పేర్కొన్నారు. ఎండీ.చాంద్‌పాషా, ఎండీ.హసన్ బేక్, షబ్బీర్, సాదిక్, అంకుష్, ఇంతియాజ్, దస్తగిరి, మాషుక్, సర్వర్, మహిబూబ్, వహీద్, యాకూబ్ పాల్గొన్నారు.

ఐసీఏఐ బ్రాంచ్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

వరంగల్ చౌరస్తా: ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్‌గా సీఏ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు హంటర్ రోడ్డులోని కార్యాలయంలో నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ వైస్ చైర్మన్‌గా మదారపు సుజిత్, కార్యదర్శిగా వినీల్ రావు, కోశాధికారిగా ఎ.నిఖిత, స్టూడెంట్ అసోసియేషన్ చెర్మన్ భగవాన్, ఎంసీ మెంబర్‌గా ఏ.భరత్‌రాజ్ బాధ్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఏ ప్రసన్నకుమార్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ ముప్పాల శ్రీధర్, రీజినల్ కౌన్సిల్ చైర్మన్ రేవతి రఘునాథన్, రీజనల్ కౌన్సిల్ కోశాధికారి భాను నారాయణరావు, రీజినల్ కౌన్సిల్ మెంబర్ మండల సునీల్, రీజినల్ కౌన్సిల్ మెంబర్ ఎర్ర తిరుపతయ్య హాజరై మాట్లాడారు. వరంగల్ బ్రాంచ్‌కు సొంత భవనం వచ్చే విధంగా తమ సహకారం అందిస్తామని అన్నారు. సీఏలు దేవ సహాయం, శ్రవణ్‌కుమార్, త్రిపురనేని గోపీచంద్, తోట కరుణాకర్, చంచల అగర్వాల్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు.. టెన్షన్ పడొద్దు

- పరీక్షల్లో మెళకువలు పాటించాలి
- వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయుల కృషి
- ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణ
- పలు అంశాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ధర్మప్రకాశ్.

ధర్మసాగర్ : ఈనెల 21 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తూ విద్యార్థుల దృష్టి చదువుపై మళ్లిస్తున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇటీవల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విషయ నిపుణులచే ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించి సబ్జెక్ట్ వారిగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

మేజర్, మైనర్ డిస్కోర్సెస్‌కు ఎక్కువ మార్కులు

ఇంగ్లిష్ పరీక్షలో మేజర్, మైనర్ డిస్కోర్సెస్‌కు ఎక్కువ మార్కులు ఉంటాయి. వీటిని సరియైన లేఅవుట్‌తో రాసేలా ప్రాక్టీస్ చేయాలి. స్టడీ స్కిల్స్‌కు సంబంధించి గ్రాఫ్ష, టేబుల్స్ అధ్యయనం చేసి జవాబులు రాయాలి. కాంప్రహెన్షన్, ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ సెంటెన్సెస్, ఎర్రర్స్‌కు సంబంధించిన ప్రశ్నలకు వ్యాకరణ దోషాలు లేకుండా జవాబులు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చు.

– కేబీ. ధర్మప్రకాశ్ ,ఆంగ్ల ఉపాధ్యాయుడు

గణితంపై భయం వీడాలి

గణితం పరీక్ష అనగానే విద్యార్థులకు భయం పట్టుకుంటుంది. కానీ భయాన్ని వీడాలి. ప్రశ్న పత్రం పూర్తిగా చదవాలి. అర్థం చేసుకున్న తరువాతనే సమాధానాలు రాయడం మొదలు పెట్టాలి. గ్రాఫ్ సమస్యను చక్కగా ప్రదర్శించాలి. ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన దత్తాంశం ఏమిటి, సాధన చేయాల్సిన అంశం, తగిన సూత్రం గుర్తించి రాయాలి. అవసరమైన చోట తగిన పటాలు గీయాలి. గణితంలో లెక్కలపై సాధన చేస్తే దానికంటే సులువైన సబ్జెక్టు లేదు. కానీ విద్యార్థులు అర్థం చేసుకోవాలని

– గిరిధరాచార్యులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు

బట్టీ పట్టకుండా అర్థం చేసుకుని చదవాలి

పరీక్ష సరళి, ప్రశ్నల రకాలు, ప్రశ్న పత్రంలోని విద్యా ప్రమాణాల వారిగా ప్రాక్టీస్ చేయాలి. పటాలు గీయడం, భాగాలు గుర్తించడం, ప్రయోగాల నిర్వహణ ఫలితాలు రాబట్టడం, సైన్సు పద్ధతిలో రాయాలి. జీవ శాస్త్ర భావనలను బట్టిపట్టిన విధానంగా కాకుండా విశ్లేషించి నేర్చుకోవాలి. వివిధ పాఠ్యాంశాల భావనలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయి. పరీక్షలో జవాబులు మంచిగా రాయగలుగుతారు.

– శ్వేత, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు

చుక్కు గుర్తు పద్యాలను కంఠస్థం చేయాలి

చుక్క గుర్తు గల పద్యాలను కంఠస్థం చేయాలి. ప్రశ్న పత్రంలో అడిగిన పద్యాన్ని ప్రాస నియమం పాటిస్తూ ప్రతిపదార్థం రాసేటప్పుడు అశ్చర్యార్థకంతో ప్రారంభించి క్రియా పదంతో ముగించాలి. గత పబ్లిక్ పరీక్షల అభ్యసనం చేస్తే చందస్సు, వ్యాకరణా ంశాలు, భాష అంశాలపైన ఇచ్చే ప్రశ్నలకు సామాధానాలు సంతృప్తిగా రాయగలిగే పట్టు వస్తుంది. కరపత్రం, నినాదాలు, అభినందన వ్యాసాలు లాంటి ప్రశ్నలకు భావ ప్రకటనలు సమర్ధవంతంగా చేస్తే తెలుగులో గరిష్ట మార్కులు సాధించవచ్చు.

– ఉమాదేవి, తెలుగు ఉపాధ్యాయురాలు

ముఖ్యమైన భావనలను నోట్ చేసుకోవాలి

ముఖ్యమైన భావనలను నోట్ చేసుకుంటూ భావనల మధ్య గల పోలికలను, బేధాలను ప్రతి పాఠంలోని పేరాలను, పట్టికలను, గ్రాఫ్‌లను స్వంతంగా విశ్లేషణ చేసి వర్తమాన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. నినాదాలు, లేఖలు, ప్రతి విద్యార్థి తెలంగాణ రాష్ట్ర ఔట్‌లైన్ పటాన్ని స్వంతంగా గీయగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. రాష్ట్రంలోని ముఖ్య నగరాలు, నదుల లొకేషన్ తెలిసి ఉండాలి. భారత దేశ పటానికి సంబంధించి ముఖ్యమైన భౌగోళిక విభాగాలు, పట్టణాలు, రాష్ట్రాలు తదితర అంశాల గుర్తింపుపై అవగాహన కలిగి ఉండాలి. పరీక్షలంటే భయం కష్టపడి పదివితే మంచి మార్కులు సాధిస్తారు.

– నవీన్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు

వైభవంగా లక్ష్మీనారసింహుడి కల్యాణం



దామెర : మండలంలోని కోగిల్వాయిలో లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రీ చంద్రగిరి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి చందర్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు దివి వెంకటజోగాచార్యులు వేదమంత్రోచ్చరణ నడుమ శ్రీదేవి, భూదేవి సహిత చెన్నకేశవస్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అర్చన, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు దివి వెంకటజోగాచార్యులు మాట్లాడుతూ.. 15 రోజుల పాటు జాతర నిర్వహిస్తామని చెప్పారు. జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దివి మురళీధరాచార్యులు, దివి కేశవాచార్యులు పాల్గొన్నారు.

కమనీయం.. రామభద్రుడి కల్యాణం

కమలాపూర్: మండలంలోని మర్రిపల్లి గుట్టపై శ్రీ రామభద్రస్వామి ఆలయంలో హోలీని పురస్కరించుకుని శుక్రవారం రామభద్రస్వామి–సీతాదేవి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీరామభద్రస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మర్రిపల్లిగూడెంలోని రంగనాయకుల దేవాలయం నుంచి సీతాదేవి, రామభద్రస్వామిని మర్రిపల్లి గుట్టకు తీసుకొచ్చి మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం పాతర్లపెల్లి గ్రామస్తులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామభద్రస్వామి–సీతాదేవి కల్యాణోత్సవానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సతీసమేతంగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కుమారులు పట్టించుకోవడం లేదని..

పురుగులమందు తాగిన వృద్ధురాలి మృతి

ఎల్కతుర్తి : కన్న కొడుకులు తనను పట్టించుకోవడం లేదని మనోవేదనకు గురై పురుగు మందు తాగిన వృద్ధురాలు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. ఈ సంఘటన భీమదేవరపల్లి మండల రత్నగిరి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన గుండెల్లి వెంకటమ్మ (70)కి ఇద్దరు కుమారులు ఉన్నారు. తనను ఎవరూ పట్టించుకోవడం లేదని భర్తతో చెబుతూ బాధపడుతుండేది. ఈ క్రమంలో తీవ్ర మనోవేదనకు గురైన ఆమె ఈనెల 13వ తేదీన క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆమె మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి కు టుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య ఈ సందరగా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని నీరుకుళ్ల క్రాస్‌రోడ్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం ప్రకారం. నీరుకుళ్లకు చెందిన కాకాని శ్రీధర్, పెంచికలపేటకు చెందిన ఆకునూరి శ్రీకాంత్ ప్రయాణిస్తున్న బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొనడంతో శ్రీధర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కటాక్షపూర్ శివారులో..

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కటాక్షపూర్ శివారులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొన్నేటి నాగశివ బైక్‌పై ములుగు నుంచి హనుమకొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో కటాక్షపూర్ శివారులో బైక్ అదుపు తప్పి డివైడర్‌కు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు.

మైనారిటీ పాఠశాలలో చేర్పించాలి



కరపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

దామెర : విద్యార్థులను మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల సైలాని బాబా దర్గాలో శుక్రవారం ములుగు మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయులు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు పాఠశాలలో చేరాలని, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దర్గా పీఠాధిపతి మహ్మద్ అబ్దుల్ హమీద్, ఎస్‌కే మొయినుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే చెత్తాచెదారం



వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల నుంచి సోడాషపల్లికి వచ్చే రహదారి పక్కనే ఆయా గ్రామాల ప్రజలు చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను పడేయడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో చెత్త సేకరించడానికి ట్రాక్టర్ ఉన్నప్పటికీ కొంతమంది రోడ్డు పక్కనే చెత్తాచెదారం పడేస్తున్నారని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు

దామెర : అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. మండలంలోని ల్యాదెళ్లలో శుక్రవారం మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ల్యాదెళ్ల శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇసుక లోడ్‌తో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. వాటిని తనిఖీ చేయగా కమలాపూర్ మండలంలోని జూజునగర్ నుంచి అనుమతులు లేకుండా వరంగల్‌కు ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. కాగా ట్రాక్టర్లు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

శాయంపేట : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసంతో ఉన్న ముస్లింలకు మండల కేంద్రంలోని మదీనా మస్జిద్‌లో శుక్రవారం ఇఫ్తార్ ఏర్పాటు చేయగా ఆయన పాల్గొని మాట్లాడారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, ఉదయం నుంచి కఠోర ఉపవాసంతో ఉంటున్న ముస్లింల భక్తి గొప్పదని కొనియాడారు. ఇఫ్తార్‌తో మనుషులంతా సోదరభావంతో ఉండాలనే సందేశం అందుతుందని అన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముస్లింలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని సూచించారు. అనంతరం ముస్లింలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మండలంలోని కొప్పుల గ్రామంలో గల పెద్దమ్మతల్లి గుడి 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కొప్పుల గ్రామ అభివృద్ధికి తనవంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మండల కేంద్రానికి చెందిన బాసాని కైలాసం కనకలక్ష్మి, బాసాని రమాదేవి జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర వినిమం వేజేస్ అడ్వైజరీ సభ్యుడు బాసాని చంద్రప్రకాశ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మహాబోధిని రక్షించుకుందాం..



ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హన్మకొండ: బోధగయా – మహాబోధి బుద్ధ విహార్‌ను బౌద్ధులతో నిర్వహించాలని, బీటీ యాక్ట్ 1949ని రద్దు చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య డిమాండ్ చేశారు. బోధగయాను రక్షించి, బుద్ధ విహార్‌ను నిర్వహించే పూర్తి బాధ్యత బౌద్ధ భిక్షువులకే ఇవ్వాలని కోరారు. బోధగయాలో పోరాటం చేస్తున్న బౌద్ధ భిక్షవులకు సంఘీభావంగా హనుమకొండ అంబేడ్కర్ కూడలిలోని గౌతమ బుద్ధ విగ్రహ ప్రాంగణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధార్థుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన బుద్ధగయాలోని ప్రాంతంలో బౌద్ధ వ్యవహారాలను బీటీ యాక్ట్ 1949 కింద ఏర్పాటు చేసుకొని బౌద్ధ సంప్రదాయాలను కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు. అందులో నలుగురు బ్రాహ్మణులు, నలుగురు బంతేజీలు, కలెక్టర్ సభ్యులుగా ఉండి బౌద్ధ వ్యవహారాన్ని కొనసాగించాల్సిన ప్రాంతంలో ప్రస్తుతం బ్రాహ్మణులే బౌద్ధ వ్యవహారాలను కొనసాగించాలని కుట్రపూరితంగా బంతేజీలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుట్ల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యుడు డాక్టర్ నవీన్, బీఎల్ఎఫ్ నాయకుడు ఐతం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ



మాట్లాడుతున్న కూరపాటి వెంకటనారాయణ

వేలేరు : క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ సూచించారు. మండలంలోని పీఎంశ్రీ తెలంగాణ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి జరిగిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదరికం లక్ష్యసాధనకు అడ్డుకాదని, ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను వినియోగించుకుని చదవాలని అన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని అందుకు తగిన విధంగా శ్రమించాలని అన్నారు. ఎంఈఓ చంద్రమౌళి, ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్, హసన్‌పర్తి గురుకుల పాఠశాల పిన్సిపాల్ అశోక్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ మహేందర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వేలేరు : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జెడ్పీటీసీ చాడ సరితను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబురాలు

జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. యువతి, యువకులు, చిన్నారులు, మహిళలు, రంగులు చల్లుకుని సంతోషంగా గడిపారు. కమలాపూర్‌లో యువకులు ఉట్టికొట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



పరకాల : హోలీ సంబురాల్లో చిన్నారులు



ఆత్మకూరులో..



కవులాపూర్ : ఉట్టి కొడుతున్న యువకులు



శాయంపేటలో..



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలో..



వేలేరు : హోలీ వేడుకల్లో చిన్నారులు



దామెరలో..



పరకాలలో..

ఆర్థికసాయం

మడికొండ: కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన గుడిపాటి కీర్తన్ (14) అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను అంబేడ్కర్ వార్డు కమిటీ సభ్యులు పరామర్శించి రూ. 32,500 నగదును శుక్రవారం అందజేశారు.